'ఆడుదాం ఆంధ్ర'ను ప్రారంభిస్తున్న మేయర్ రామయ్య

పోర్లు దండాలతో

అంగన్వాడీల నిరసన

- 15వ రోజుకు చేరిన సమ్మె
- పార్టీలు, ప్రజాసంఘాల భారీ సంఘీభావం

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

అంగన్వాడీలు కర్నూలు ధర్నాచౌక్‌లో మంగళవారం పొర్లు దండాలతో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. 15వ రోజు అంగన్‌వాడీల సమ్మెలో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు, వెల్లువలా వచ్చి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి నాయకత్వంలో టిడిపి బృందం సమ్మె శిబిరానికి వచ్చి సంపూర్ణ మద్దతు తెలిపారు. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గట్టు తిమ్మప్ప, జిల్లా అధ్యక్షులు కారేకృష్ణ, ఎపి టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి హృదయరాజు జిల్లా కార్యదర్శి మరియానంద్, జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ లు సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో ఎఐటియుసి, ఆటో సంఘం నాయకులు వెంకటకష్ణారెడ్డి, వెంకటేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, ఓర్వకల్లు సిపిఎం మండల కార్యదర్శి జి.నాగన్న, పంచలింగాల మాజీ సర్పంచి ఆంజనేయులు, తాండ్రపాడు సర్పంచు బాలపీర తదితరులు సమ్మె వద్దకు చేరుకొని అంగన్వాడీల పోరాటంలో తాము సంపూర్ణంగా పాల్గొని విజయం సాధించే వరకు అండగానిలబడతామని అన్నారు. శ్రామిక మహిళ నాయకులు పి.నిర్మల మాట్లాడుతూ ఈదీక్ష శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపిన వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, సిఐటియు జిల్లా నాయకులు ఎం.గోపాల్, నగర కార్యదర్శి సిహెచ్.సాయిబాబా, సిఐటియు నగర నాయకులు కె.సుధాకరప్ప, ఎస్.మహమ్మద్ రఫీ, కె.రామకృష్ణ, రహిమాన్

గూడూరులో పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

గూడూరు : గూడూరులో అంగన్వాడి కార్మికులు సమ్మె శిబిరంలో పొర్లు దండాలు పెడుతూ జగనన్న అంగన్వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. గూడూరులో అంగన్వాడిల సమ్మె శిబిరానికి సిపిఐ జిల్లా కార్యావర్గ సభ్యులు బి.కృష్ణ, కోడుమూరు, గూడూరు, మండలాల కార్యదర్శులు బి.రాజు,శ్రీనివాసులు, ఎఐటియుసి తాలూకా కార్యదర్శి రాముడులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జె.మోహన్, అంగన్వాడి కార్మిక సంఘం నాయకురాలు అరుణ, ఇందుమతి, అనంతమ్మ, రాజేశ్వరి, లక్ష్మి, సునంద, రత్నమ్మ, కళావతి పాల్గొన్నారు.

సిఐటియు అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు బి. రేణుక, ఎఐటియుసి అంగన్వాడి సంఘం నాయకులు వెంకటేశ్వరమ్మ, శ్రీలత, పార్వతి, సంధ్యారాణి, ప్రభావతి, మహాలక్ష్మి,ప్రియాంకభాయి, రాధిక, రత్నమ్మ, సరోజమ్మ, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఎపి రైతుసంఘం సంఘీభావం : ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ నాయకత్వంలో రైతులు, రైతు సంఘం నాయకులు కర్నూలు ధర్నా చౌక్‌కు ప్రదర్శనగా వెళ్లి సంఘీభావం తెలిపారు. జి.రామకృష్ణ మాట్లాడుతూ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఎపి రైతు సంఘం మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన సమస్యను పరిష్కరించాలన్నారు.

అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, టిడిపి నాయకులు

క్రీడాకారుల్లో నైపుణ్యం వెలికితీతకే

'ఆడుదాం ఆంధ్ర'

- మేయర్ రామయ్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడానికి 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని చేపట్టినట్లు నగర మేయర్ బివై.రామయ్య పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని స్టేడియంలో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని మేయర్ బివై.రామయ్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ రామయ్య మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'ఆడుదాం ఆంధ్ర' అనే కార్యక్రమం ద్వారా ఐదు దశల్లో అభ్యర్థులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. దేశంలో జరిగే క్రీడల్లో ఆంధ్రను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయడఎధీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. 'ఆడుదాం ఆంధ్ర' క్రీడల్లో పాల్గొనేందుకు జిల్లాలో 1,89,929 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. అందులో పురుషులు 1,05,271, స్త్రీలు 42,973 మంది నమోదు చేసుకున్నారని చెప్పారు. ఐదు రకాల క్రీడలైన కబడ్డీ, ఖోఖక్ష, బ్యాడ్మింటన్, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి సుమారు రూ.12 కోట్ల పారితోషికం కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంకా చేయూతను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం వారికి శిక్షణ కూడా ఇస్తుందని చెప్పారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డెవలప్‌మెంట్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిరసనను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్ - కలెక్టరేట్ ఎదుట భిక్షాటనతో నిరసన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ధర్నా చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటిల్, జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు, జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కరే కృష్ణ పాల్గొని మద్దతు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఉపాధ్యాయ సంఘాలు అండగా ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించా లని కోరారు. పార్ట్ టైం విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి వేతనాలు సక్రమంగా చెల్లించాలని కోరారు. అనంతరం సమగ్ర శిక్ష అభియాన్ జిసిడిఒ సునీతను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు జె.నాగేశ్వరరావు, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగన్న, రాజు, జిల్లా నాయకులు రఫీ, భాస్కర్, శంకర్, రమణ, వెంకట్ రాముడు, కృష్ణమూర్తి, మల్లేశ్వరి, చంద్రకళ, ప్రసన్నలక్ష్మి, మల్లికార్జున, నరసింహులు, మహ్మద్ రఫీ, దాదా బాష, భిక్షాటన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయిల్ నాయకులు బాబు సాహెబ్, రవి కుమార్, మురళీమోహన్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట చేపట్టిన భిక్షాటన నిరసనలో మాట్లాడుతున్న రవికుమార్

4 జిల్లాల ఎస్‌పిలతో డిఐజి సమీక్ష

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్‌పిలతో కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సెంథిల్ కుమార్ మాట్లాడుతూ 2024 లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉద్యోగుల బదిలీలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల బదిలీలు, ఎన్నికలతో సంబంధం ఉన్నవారు, దీర్ఘకాలంగా ఒకే చోట ఉన్నవారిని ఎన్నికల విధులలో ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. 3 ఏళ్ళుగా ఒకే జిల్లాలో ఉన్నవారిని కొనసాగించకూడదని సూచించిందన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు పోలీసుశాఖలోని అడిషనల్ ఎస్‌పి, డిఎస్‌పి స్థాయి నుంచి ఎస్ఐ స్థాయి వరకు , డిప్యూటేషన్ లలో పని చేస్తున్న వారి ఆయా కాలపరిమితిని బట్టి కొత్త జిల్లాల ప్రకారం జనవరి లోగా చేపట్టాల్సిన బదిలీల ప్రక్రియ పై ఆరా తీశారు. కర్నూలు రేంజ్ పరిధిలో గతంలో విధులు నిర్వహించిన పోలీసు అధికారుల రికార్డులను పరిగణలోనికి తీసుకోని నివేదికలు సిద్ధం చేసి పారదర్శకంగా బదిలీలు చేపట్టాలన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతోందని, ఎన్నికల సన్నద్ధత, శాంతిభద్రతల పరిరక్షణ పై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు జాగ్రత్తల చర్యలు పాటించాలని పోలీసు అధికారులకు డిఐజి సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్‌పి.కె.రఘువీర్ రెడ్డి, కడప జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్, అన్నమయ్య జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు పాల్గొన్నారు.

ఎస్పీలతో మాట్లాడుతున్న డిఐజి సెంథిల్ కుమార్

క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

- సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, మునిసిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి హామీలను అమలు చెయ్యాలని, క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇవ్వాలని, మునిసిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి హామీలను అమలు చెయ్యాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు డిమాండ్ చేశారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ క్లాప్ డ్రైవర్ల పెండింగ్ జీతాలు ఇవ్వాలని అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం, పిఎఫ్, ఇఎస్ఐ వీక్లీఆఫ్‌లు అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని, ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ కార్మికులకు ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ 10వ రోజు క్లాప్ ఆటోలను బంద్ చేసి సిఐటియు నగర అధ్యక్షుల, కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, సాయిబాబా అధ్యక్షతన కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు మంగళవారం నిరసన తెలిపారు. ఎండి. అంజిబాబు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మారెళ్ల విజయ రామాంజనేయులు, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకరప్ప, ఆటో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి మైముద్ లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు చేయాలన్నారు. క్లాప్ డ్రైవర్స్ కు 6నెలల నుండి12 నెలల వరకు ఇవ్వవలసి ఉందన్నారు. పెండింగు జీతాలు ఇవ్వకుండా కార్మికుల కుటుంబా ల జీవితాలతో ఆటలాడు తున్నారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వానికి, మునిసిపల్ అధికారులకు మానవత్వం లేదని నిరూపించు కున్నారని అన్నారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వ పెద్దలు, మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని క్లాప్ డ్రైవర్స్ పెండింగ్ జీతాలు తక్షణమే ఇప్పించాలన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని, మున్సిపల్ వర్కర్స్ ను అప్కాస్ నుండి బయటికి తెచ్చి అందరినీ పర్మినెంట్ చేయాలని, పాత పద్ధతిలో పెంచిన అమలు చేయాలని, ఇంజనీరింగ్ వర్కర్స్‌కు తక్షణమే హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు రెడ్డి ఏజెన్సీ పైన ఒత్తిడి చేసి పెండింగ్ జీతాలు ఇప్పించి, ఇఎస్ఐ,పిఎఫ్ పూర్తిగా అమలు చేయించాలనిన్నారు. లేదంటే సమ్మె కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుమార్, ఇస్మాయిల్ క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు డిమాండ్ చేశారు.

దామోదరం సంజీవయ్య బిసి హాస్టల్‌లో వంటను పరిశీలిస్తున్న గౌరుచరిత

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు

మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేశారు. బస్టాండ్ ఆవరణలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శాంతన్న అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల ఏర్పాటుచేసిన సమ్మె శిబిరానికి సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ సమ్మెశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జే, మోహన్ మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచారంలో తమ అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి ఐదేళ్లయినా ఒక్క మున్సిపల్ కార్మికుని కూడా రెగ్యులర్ చేయలేదన్నారు. రెగ్యులర్ చేయకపోగా మున్సిపల్ కార్మికులందరినీ ఆప్కాస్ లో విలీనం చేసి కార్మికులకు తీరని ద్రోహం చేశాడని, కరోనాకాలం లో రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు కరోనా భయంతో బయటికి రాలేదన్నారు. కానీ మున్సిపల్ కార్మికులు తమ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారని, అటువంటి కార్మికులకు కేవలం దండలేసి శాలువాలకు కప్పి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని, ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల కష్టాలను గుర్తించి వారికి ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ కాంటాక్ట్ ఇన్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్కు, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, గ్రా డ్యూటీ, పెన్షన్ ఇవ్వాలని,,ఆయన డిమాండ్ చేశారు, కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు గుంతన్న, గ్రేసమ్మ, అచ్చమ్మ, శేఖర్, వెంకటేశ్వర మ్మ,గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో మున్సిపల్ కార్మికుల సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న మోహన్

అసౌకర్యాల మధ్య బిసి హాస్టల్ విద్యార్థులు

మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం

బిసి హాస్టల్ ను సందర్శించన గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అసౌకర్యాల మధ్య బిసి హాస్టల్ విద్యార్థుల జీవనం సాగిస్తున్నారని, మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి విమర్శించారు. మంగళవారం కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలోని దామోదరం సంజీవయ్య బి సి విద్యార్థుల వసతి గృహాలు ఆమె సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. గౌరు చరిత హాస్టల్‌కు వస్తున్నారనే విషయం తెలుసుకుని విద్యార్థులకు ముందుగా దుప్పట్లు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం సరిగ్గా ఇవ్వలేకపోవడం దురదష్టకరమన్నారు. వంటను పరిశీలించారు. దుప్పట్లు, బాత్రూంలు శుభ్రం లేక దుర్వాసనతో ఉండటం, కనీసం సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. వార్డ్ ఇంచార్జి పెద్ద పాడు తిరుమలేశ్వర్ రెడ్డి, అర్బన్ నాయకులు ధనుంజయ, పెద్దపాడు పెద్ద బీచుపల్లి, చిన్న బీచు పల్లి సోదరులు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, మాల మహేంద్ర, అయ్యన్న, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆడదాం ఆంధ్ర ప్రారంభం

ప్రజాశక్తి-మద్దికేర

మద్దికేర మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపిడిఒ నరసింహ మూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరు కోవడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆడదాం ఆంధ్రలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కోకో, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో విద్యార్థులు తమ ప్రతిభను సాధించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా మండల స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయికి ఎదిగే దిశగా ప్రభుత్వం ముందుకు వెళు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్ రెడ్డి, ఎంఇఒ రంగస్వామి, తహశీల్దార్ నాగభూషణం, ఉపాధ్యాయుల గోపాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ నరసింహమూర్తి

సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఈ దేశంలో ఆవిర్భవించి 99 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా నగరంలో పార్టీ శాఖలు ఉన్న ప్రతి చోట దాదాపుగా 20 శాఖల్లో ఎర్రజెండాలు ఆవిష్కరించుకొని సమావేశాలు జరుపుకొని స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం కర్నూలు నగరంలో జిల్లా కార్యాలయం దగ్గర సిపిఐ పతాకాన్ని జిల్లా పార్టీ కార్యదర్శి గిడ్డయ్య ఆవిష్కరించారు. సిపిఐ కర్నూలు నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడారు. సిపిఐ 1925 డిసెంబర్ 26 ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ నగరంలో పార్టీ ఆవిర్భవించి నాటి స్వాతంత్ర ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి కాన్పూర్ మిరాజ్ కుట్ర కేసులను ఎదుర్కొన్నదన్నారు. సిపిఐ నాయకులు ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని మొట్టమొదట నినదించారన్నారు. ఇప్పటి వరకు సిపిఐ దేశంలో రాష్ట్రంలో సాధించిన విజయాలను వివరించారు.

రసవత్తంగా రాతిదూలం లాగుడు పోటీలు

ప్రజాశక్తి- తుగ్గలి

మండల పరిది లోనే లింగనేందొడ్డి గ్రామ సమీపంలోనే గద్దవాల గౌతమ మహాముని కొండలలో శ్రీభూదేవి, శ్రీముని రంగస్వాముల కళ్యాణ రథోత్సవం సందర్భంగా నిర్వహించిన రాతిదూలం లాగుడు పోటీలు రసవత్తంగా జరిగాయి. ఈ పోటీలను వైసిపి నాయకులు మునిరెడ్డి, బహుమతుల దాత కుమ్మరి నెట్టికంటయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు వినోదం కలిగించేందుకు ఈ పోటీలను నిర్వహించారు. విజేతలైన వృషభా యజమానులకు నగదు బహుమతులు రూ.40 వేలు, రూ.30వేలు, రూ 20వేలు, రూ.10వేలు, రూ 5 వేలు ల ను దాత కుమ్మరి నెట్టికంటయ్య అందజేశారు. ఎంపిటిసి జల్లా సుంకన్న, వైసిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి ,మధు, ఫీల్డ్ అసిస్టెంట్ మునిస్వామి పాల్గొన్నారు.

రాతిదూలాన్ని లాగుతున్న వృషభాలు

విజయంతో తిరిగి రావాలి : డాక్టర్ శంకర్‌శర్మ

టెన్నికాయిట్ జిల్లా జట్టుకు టీ షర్టులను పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో జరిగే 41 వ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు విజయంతో తిరిగి రావాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ అన్నారు. కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలో పాల్గొనేందుకు వెళ్తున్న క్రీడాకారులకు క్రీడా దుస్తులను డాక్కర్ శంకర్‌శర్మ పంపిణీ చేశారు. టేన్నికాయిట్ క్రీడాసంఘం ప్రతినిధి రవితేజ, సీనియర్ క్రీడాకారులు రమణ, జగన్, కోచ్ జయేశ్వరి పాల్గొన్నారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటమి సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని అలవర్చుకుంటారని చెప్పారు. క్రీడల్లో ప్రతి ఒక్కరూ విజయం సాధించాలని కోరుకుంటారని, క్రీడల్లో పాల్గొనడం కూడా ముఖ్యమైన విషయని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. మారిన జీవనశైలి వల్ల కూడా అనేక వ్యాధులు వస్తున్నాయని ఆయన వివరించారు. సరైన ఆహారపు అలవాటు లేకపోవడం వల్ల జీర్ణకోశ సంబంధ వ్యాధులు, కలుషిత నీరు తాగడం వల్ల జాండీస్, అపరిశుభ్రత వల్ల దోమకాటు గురై మలేరియా, డెంగీ లాంటి ప్రమాదకర వ్యాధులకు గురవుతున్నారని వివరించారు. చలి తీవ్రత నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లాకు వెళుతున్న క్రీడాకారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళా క్రీడాకారులు సుదూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. మహిళలు క్రీడల్లో పాల్గొనడం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. కుటుంబంలో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళా సాధికారత కోసం జరుగుతున్న కార్యక్రమాలను ఆయన ఉదాహరించారు. విద్యార్థులు గెలుపు ఓటమిని సమానంగా తీసుకొని జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు.

టీ షర్టులను పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

16వ రోజు న్యాయవాదుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఎపి భూ యాజ మాన్యహకు చట్టమును రద్దు చేయాలని న్యాయవాదులు ధర్నా చౌక్ లో చేస్తున్న రిలే నిరహర దీక్షలు 16 వ రోజు చేశారు. ఈ దీక్షలలో మంగళవారం హరినాథ్ చౌదరీ, కాళీవిశ్వనాథ్, సత్య వరప్రసాద్, పులిరాజు, మహేష్ గౌడ్ కూర్చున్నారు. ఈ శిబిరానికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పెరుగు పురుషోత్తమ్ రెడ్డి, ప్రభాకర్ యాదవ్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ సంఘీభావము తెలిపారు. ఎపి 512 జిఒను రద్దు చేయాలని ప్రజల నుండి సంతకాలు సేకరణ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జయరాజ్ , నారాయణ, నరేంద్ర నాథ్ యాదవ్, చంద్ర మౌళిశ్వర రెడ్డి, హేమలత రెడ్డి , చంద్రుడు, బాబు సాహెబ్, ఆంజనేయులు బార్ అసోషియషన్ ప్రెసిడెంట్ నాగభూషణం నాయుడు, జనరల్ సెక్రటరీ చక్రప్రాణి పాల్గున్నారు. హైకోర్టులో పిల్‌ను కర్నూలు న్యాయ వాదుల సంఘం ఆధ్వర్యంలో హైకోర్టు అమరావతిలో భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని హై కోర్టు న్యాయవాది వై. బాలజీ ద్వారా కేసు నమోదు చేశారు.



'అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలో వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

అంగన్వాడీ వర్కర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాధా డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం ఆశావర్కర్స్ మద్దతు తెలిపారు. అనంతరం తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడీలకు, ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఐ సీనియర్ నాయకులు అంజినయ్య, ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, సరోజమ్మ, విశ్వకుమారి, ఆశావర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నాగ లక్ష్మి, ఆశాలు లక్ష్మి, అన్నపూర్ణ, జయలక్ష్మి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు ఆశావర్కర్లు మద్దతు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, తహశీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బోయ శివలక్ష్మి, సిఐటియు, ఎఐటియుసి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రాముడు, తిమ్మగురుడు, విశాలాక్షి, భాగ్యశ్రీ, నాగవేణి, సుజాతమ్మ, వీరేషమ్మ, నరసమ్మ, లక్ష్మి, గీత, ఫాతిమా పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ కమిషనర్‌కు నోటీసు ఇస్తున్న నాయకులు

మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఇంజినీరింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, పట్టణ అధ్యక్షులు తిప్పన్న కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికుల సర్వీసును పరిగణనలోకి తీసుకొని పర్మినెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని తెలిపారు. కార్మికులు మరణిస్తే కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. **ఎమ్మిగనూరు** మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె బాట పట్టారు. స్థానిక సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె.నాగరాజు, ఇస్మాయిల్, ప్రతాప్ మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారసత్వ నియామకాలు చేపట్టి, గ్రాట్యుటీ ఇవ్వాలని కోరారు. సిఐటియు నాయకులు బోయ రాముడు, ఐఎఫ్‌టియు నాయకులు రాజు, అల్లాబకాష్, తిక్కయ్య, నాగప్ప, లక్ష్మన్న, పెద్ద కేశన్న, సాల్మన్, మునీంద్ర, సోమన్న, మల్లి, తులసమ్మ, అరుణ, శైలజ, పల్లవి రాజు పాల్గొన్నారు.

క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్న వైసిపి

- వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున

ప్రజాశక్తి- దేవనకొండ

వైసిపి ప్రభుత్వం క్రీడ రంగానికి పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తోందని వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జడ్‌పిటిసి కిట్టు తెలిపారు. మంగళవారం దేవనకొండలోని గెస్ట్‌హౌస్‌లో 'ఆడుదాం ఆంధ్ర'పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్ర'లో పేరు నమోదు చేసుకున్న ప్రతి క్రీడాకారుడూ పాల్గొని ప్రతిభను చాటాలన్నారు. యువత క్రీడల వైపు మొగ్గు చూపేలా చేయడమే 'ఆడుదాం ఆంధ్ర' ముఖ్యఉద్దేశమని తెలిపారు. ఫిబ్రవరి 10 వరకు 47 రోజులపాటు ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైసిపి నాయకులు కందనాతి రంగన్న, యూసుఫ్ బాష, కరివేముల వీరేష్, వెంకటాపురం రామాంజనేయులు, మద్దిలేటి, కప్పట్రాళ్ల రాము, కో ఆప్షన్ సభ్యులు జుబేర్, పల్లెదొడ్డి చంద్రన్న, ప్రకాష్, చిన్నారెడ్డి, రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కప్పట్రాళ్ల మల్లికార్జున

ప్రతిభను వెలికి తీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ఆదోనిలో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే

యువత ఆరోగ్యం కోసం, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర'ను చేపట్టారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థుల చేత గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కాగడాలను వెలిగించి, క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బ్యాటింగ్ చేయగా డిఇఒ రంగారెడ్డి బౌలింగ్ చేశారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, డిపిఒ నాగరాజ నాయుడు, ప్రత్యేకాధికారి నారాయణ మూర్తి వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అంతకు ముందు ఆదోని ఎంఐ మహానుద్దీన్, రాఘవేంద్ర బాలనాగిరెడ్డికి శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. వైసిపి మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పెట్రోలు బంక్ శీను, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్ఎ వేణు గోపాల్ రాజ్, ఎంపిడిఒ మణిమంజరి, ఇఒ నాగరాజు, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచులు హోటల్ పరమేష్, వీరనాగప్ప, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు. **ఆదోని** మున్సిపల్ మైదానంలో 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్రీడలు ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహన్ని నింపారు. వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన అంజలీ శర్వాని, ఖాజా బందే నవాజ్, శ్రావణి, మాణిక్యం సాగర్, షేక్ సుభాన్‌ను సన్మానించి, పారితోషికం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ బి.శాంత, మార్కెట్ యార్డు నజీర్ అహ్మద్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ డిఇఒ వెంకట సుబ్బారెడ్డి, ఎంఇఒ శివరాములు పాల్గొన్నారు. **నందవరం**లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను డిఆర్‌డిఎ పీడీ సలీం బాష, సర్పంచి తోట సావిత్రి, ఉప సర్పంచి శివారెడ్డి గౌడ్, ఎంపిడిఒ దశరథ రామయ్య, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య స్వామి, ఎంఇఒ సుదర్శన్ రెడ్డి, ఎఒ కృష్ణమూర్తి, ఎపిఎం వీరన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని వీవర్స్ కాలనీ మైదానంలో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను మున్సిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహ్మద్ ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, టౌన్ బ్యాంకు చైర్మన్ కొమ్ము రాజశేఖర్, ఎంపిడిఒ బంగారమ్మ, ఎంఇఒ అంజనేయులు, ఎపిఎం శ్రీనివాసులు, పీడీలు అస్లాం, శ్రీనివాసులు, మారుతీశ్వర్మ, రాజా రామ్మోహన్, హేమలత, సుజన కుమారి, నాగేశ్వరి, సత్య నారాయణ, దేవపుత్ర, వైసిపి నాయకులు బుట్టా రంగయ్య, వినయ్ పాల్గొన్నారు. **గోనెగండ్ల** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఇఒలు రామాంజనేయులు, నీలకంఠ ఆధ్వర్యంలో 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆడుదాం ఆంధ్ర లోగోతో కూడిన క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి, జెడిఎ పిఎల్.వరలక్ష్మి, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, వైసిపి మండల యూత్ నాయకులు టి.బందే నవాజ్, ఇఒఆర్‌డి నగేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాసరెడ్డి, ఎఒ హేమలత, పంచాయతీ కార్యదర్శి సతీష్, పీడీ షఫీ, పిఇటిలు అమానుల్లాబేగ్, కల్యాణి పాల్గొన్నారు. **కౌతాళం** జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో క్రీడలను ప్రారంభించారు. వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి, సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ఎంపిడిఒ సుబ్బరాజు, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గా ధర్మకర్త మున్నా సాహెబ్, పాల్గొన్నారు. **పెద్దకడబూరు** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను ప్రారంభించారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఎంఇఒ రామమూర్తి, సర్పంచి రామాంజనేయులు, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బి.చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు ముక్కరన్న, అర్లప్ప, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, విఆర్ఒ వీరారెడ్డి పాల్గొన్నారు. **చిప్పగిరి**లో ఇంటర్ కళాశాల వద్ద జెండాను ఆవిష్కరించి, 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను ప్రజా ప్రతినిధులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కెజిబివి బాలికలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ ఆటలను ప్రారంభించారు. ముఖ్యఅతిథులుగా ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, చిప్పగిరి సర్పంచి గోవిందరాజులు, మండల ప్రత్యేకాధికారి కె.వేణుగోపాల్, తహశీల్దార్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఇన్‌ఛార్జీ ఎంపిడిఒ శ్రీనివాసులు, ఇఒఆర్‌డి బాలన్న, ఎంఇఒలు సావిత్రమ్మ, బాలనాయుడు, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి, ప్రధానోపాధ్యాయులు పెద్ద నాగన్న, పిఇటిలు రమాదేవి, సరస్వతి, వైసిపి నాయకులు రాజన్న, శ్రీధర్, సూర్య, మురళీ పాల్గొన్నారు. **దేవనకొండ** సచివాలయ ఆవరణలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుముంబా పోటీలను ప్రారంభించారు. అలాగే మండలంలోని నేలతలమర్రి గ్రామంలో వ్యవసాయ సలహా సంఘం కమిటీ అధ్యక్షులు హంపి రెడ్డి, ఎఒ సురేష్ బాబు, తెర్నేకల్ గ్రామంలో సర్పంచి అరుణ్ కుమార్, పి.కోటకొండ గ్రామంలో వైసిపి నాయకులు హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి పోటీలను ప్రారంభించారు. తహశీల్దార్ వెంకటేష్ నాయక్, ఎంపిడిఒ గౌరీదేవి, ఎపిఎం రమేష్, ఎపిఒ కృష్ణమూర్తి, వైసిపి నాయకులు టోపీ యూసుఫ్ బాష, మద్దిలేటి, పెనుమాడ రామాంజనేయులు పాల్గొన్నారు.

చిప్పగిరిలో క్రీడలను ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

ఎమ్మిగనూరులో ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్

నందవరంలో పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

దేవనకొండలో పోటీలను ప్రారంభిస్తున్న జడ్‌పిటిసి కిట్టు

కౌతాళంలో కిట్లను అందజేస్తున్న నాయకులు

గోనెగండ్లలో వందనం సమర్పిస్తున్న విద్యార్థినులు

భూ సర్వే లోపాలపై భగ్గుమన్న రైతులు

- రోడ్డుపై బైఠాయింపు

ప్రజాశక్తి - ఆస్పరి

భూ సర్వే లోపాలపై చిరుమాన్‌దొడ్డి గ్రామ రైతులు భగ్గుమన్నారు. తమకు సంబంధించిన భూములు రికార్డుల్లో తక్కువగా నమోదు కావడంతో మంగళవారం రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి, సిపిఐ సభ్యులు నాగేంద్రయ్య ఆధ్వర్యంలో ఆస్పరి బస్టాండ్ రోడ్డుపై బైఠాయించి దాదాపు గంటసేపు రాస్తారోకో చేపట్టారు. కిలోమీటరు మేర ట్రాఫిక్ స్తంభించింది. భూ రీసర్వే వద్దు, పాత పాస్ పుస్తకాలే ముద్దు అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో ఎస్ఐ వరప్రసాద్ ఆందోళన విరమించాలని చెప్పినా రైతులు వినలేదు. తహశీల్దార్ వచ్చే సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆందోళన స్థలానికి చేరుకున్న తహశీల్దార్‌కు, రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. భూ సర్వే ఇష్టానుసారంగా చేయడం వల్ల తమ భూములు పోగొట్టుకోవాల్సి వస్తుందని రైతులు మండిపడ్డారు. గ్రామంలో పదుల సంఖ్యలో రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. భూ సర్వేను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తహశీల్దార్ స్పందించి... భూ సర్వే వల్ల రైతులకు నష్టం వాటిల్లితే రద్దు చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతులు రాజు, మునిస్వామి, మహానంది, రంజాన్, మహానంది, ఉచ్చప్ప, అయ్యమ్మ, శివరాజు, ఆనంద్ పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించిన రైతులు

సమస్యలతో ప్రజల ఇబ్బంది

- శివన్న నగర్‌లో మాజీ ఎమ్మెల్యే బీవీ పర్యటన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని శివన్న నగర్, జోగి కాలనీలో ఆయన పర్యటించారు. ప్రజలను కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను బీవీ దృష్టి తీసుకొచ్చారు. టిడిపి నాయకులు రంగస్వామి గౌడ్, రామదాసు గౌడ్, మల్లికార్జున, దయాసాగర్, రామకృష్ణ నాయుడు, తురెగల్ నజీర్ అహ్మద్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్ : నవరత్నాల పేరిట నవమోసాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో రత్నాన్ని ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు కరువుతో అల్లాడుతున్నారని తెలిపారు. యువత నిరుద్యోగ సమస్యలతో, అంగన్వాడీలు, ఆశావర్కర్లు వైసిపి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రూ.100 కోట్ల ప్రజాధనంతో 'ఆడుదాం ఆంధ్ర' అనే సరికొత్త పథకాన్ని ప్రవేశ పెట్టడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో యువతను మోసం చేస్తున్నారని తెలిపారు. టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు ప్రపంచస్థాయి క్రీడాకారులను తయారు చేసి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. నేడు జగన్మోహన్ రెడ్డి క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేసి కేవలం ఓట్ల కోసం 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో ఆడుతున్న డ్రామాను ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు.

పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

అంగన్వాడీల ఆధ్వర్యంలో

మంత్రి ఇంటి ముట్టడి

- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి హామీ

ప్రజాశక్తి-ఆలూరు

రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులుగా రోడ్లపై నిరసన తెలుపుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని అంగన్వాడీలు మంగళవారం మంత్రి గుమ్మనూరు జయరామ్ ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బాలరంగమ్మ, ప్రభావతి, భారతి ఆధ్వర్యంలో అంగన్వాడీలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ ఇంటిని ముట్టడించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీనే తాము అడుగుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కనికరం లేకుండా వారి నిరసన దీక్షలను కూడా భగ్నం చేస్తోందని మండిపడ్డారు. సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తూ, కనీస వేతనం కోసం పోరాడే వారిని అసహనానికి గురి చేయడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి డిమాండ్లను నెరవేర్చాలని మంత్రికి విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సిఐటియు నాయకులు కృష్ణ, షాకీర్, డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్ పాల్గొన్నారు. **మంత్రాలయం** ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు టిడిపి సీనియర్ నాయకులు రాఘవేంద్ర రెడ్డి, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, యువనేతలు సురేష్ నాయుడు, రామకృష్ణారెడ్డి మద్దతు తెలిపారు. **ఎమ్మిగనూరు** తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో గరిటె, గిన్నెల శబ్దంతో నిరసన చేపట్టారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు గోవర్ధనమ్మ, బసమ్మ, కృష్ణవేణి, శైలజ, నీరజ, నాయకులు తిమ్మగురుడు, రాముడు, రాజు, వెంకటలక్ష్మి, నాగేశ్వరమ్మ, రామలింగమ్మ, పద్మ, గాయత్రి, అరుణ, బండా లక్ష్మి, యుఎమ్.నాగలక్ష్మి, జయమ్మ, ఈరమ్మ, పార్వతి పాల్గొన్నారు. **కౌతాళం**లో అంగన్వాడీలు వారి ఇళ్లలో ఉండే కాళీ ప్లేట్లు తీసుకొని గెరిటలతో తప్పెటలాగా వాయించి నిరసన తెలిపారు. ప్రాజెక్ట్ ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య పాల్గొన్నారు. **ఆదోని** అంబేద్కర్ విగ్రహం నుంచి భీమాస్ సర్కిల్ వరకు ప్లేట్లు, గంటెలతో శబ్దం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రేణుక, జానకి అధ్యక్షతన వహించారు. ఎపిటిఎఫ్ తరపున రఘురామయ్య, నాగరాజు, పిడిఎస్ఒ జిల్లా నాయకులు తిరుమలేష్‌లు సమ్మెకు మద్దతు తెలిపారు. సిఐటియు సీనియర్ నాయకులు పి.ఈరన్న, బి.మహానంద రెడ్డి, సిఐటియు కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి, కృష్ణమూర్తి, ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్, విజయ్, అంగన్వాడీలు పద్మ ,రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనాకుమారి, రిజ్వానా, శారద, ఈరమ్మ పాల్గొన్నారు. **కోసిగి**లో సిపిఐ మండల కమిటీ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు అంగన్వాడీల దీక్ష శిబిరానికి వెళ్లి సంపూర్ణ మద్దతు తెలిపారు. సిఐటియు మండల నాయకులు వీరేష్ అధ్యక్షత వహించారు. సిపిఐ మండల నాయకులు గోపాల్ రాజు, వీరేష్, చిన్న, ఆశావర్కర్స్ యూనియన్ మండల నాయకులు వెంకటమ్మ, లక్ష్మి, రాధమ్మ మాట్లాడారు. సిపిఐ నాయకులు మూకప్ప, ఓంకార స్వామి, హనుమేష్, వెంకటేష్, నరసింహులు, రాజేష్, కెవిపిఎస్ నాయకులు హనుమంతు, వ్యకాస మండల కార్యదర్శి నాగేంద్ర, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు ఇందిరమ్మ, పార్వతి, లక్ష్మీ, కందుకూరు సుజాత, సంధ్య, మంజుల, నాగవేణి, హబీబా పాల్గొన్నారు.

ఆలూరులో మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

మంత్రాలయంలో మద్దతు తెలుపుతున్న టిడిపి నాయకులు


ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు


ఎమ్మిగనూరులో నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE DHONE

O.S. No. 107/2023

Andhra Pragathi Grameena Bank
Rep by its Manager, Veldurthi ... Plaintiff

Vs

B. వెంకటరమణ,
S/o. ఈశ్వరయ్య,
బోగోలు గ్రామం,
వెల్దుర్తి మండలం,
కర్నూలు జిల్లా ... ప్రతివాది నెం.2

ప్రతి వాది సమన్స్

పై దావాను వాది బ్యాంకు నందు M. మధుకి ఉన్న క్రాప్‌లోన్ రికవరీ కోసం దావా దాఖలు చేయడంమైనది. నీవు జామినుగా ఉండి కోర్టు సమన్స్ తీసుకొన నందున ఈ సమన్స్. కావున పై కోర్టు నందు నీవు 23-01-2024వ తేదిన ఉదయం 10-30 గంటలకు నీవు కాని, నీ తరపు వకీలు గాని ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవచ్చును. లేనంతట నీ పరోక్షమందు తీర్మాణించబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా : 23-01-2024

ఇట్లు
M. గోపాల్ రెడ్డి,
అడ్వకేటు,
డోన్. సెల్ : 9440557898

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT BALLARI
F.D.P. No. 19/2022

Between:-
Smt. Hanumanthamma & others ..... Petitioners
AND
Talavara Siddaiah & others ... Respondents

To,
R-6: Smt. Sushilamma
W/o Barikara Mallappa,
Aged about: 44 years,
R/o Kokkarachedu Village,
Aluru Taluk,
Kurnool District, A.P.

NOTICE

WHEREAS, the above named petitioners has filed the above petition under Order 26 Rule 13 R/w section 54 of CPC for passing final decree as per preliminary decree in O.S.No.289/2019 dated 18-07-2022.

You are hereby summoned to appear in this Court in person, or by a pleader duly instructed, and able to answer all material questions relating to petition, or who shall be accompanied by some person able to answer all such questions, on the day of 23-1-2024 at 11 o' clock in the fore noon, to answer the case.

Take notice that, in default of your appearance on the day before mentioned, the case will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Court, this day of 21-12-2023

By Order of the court.

R. HULIRAJA
Advocate for the petitioners

'ఫ్యాషన్ డిజైన్'తో మహిళలకు ఉపాధి

- త్వరలో మంత్రాలయంలో ఫ్యాషన్ డిజైన్ ఇనిస్టిట్యూట్
- నిర్వాహకులు సాధన

ప్రజాశక్తి - మంత్రాలయం

ఫ్యాషన్ డిజైన్ నేర్చుకోవడం వల్ల యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు పొందవచ్చని సుమేధ ఫ్యాషన్ డిజైన్ ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు సాధన తెలిపారు. మంగళవారం స్థానిక రామచంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. శ్రీనివాస సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ఆశీస్సులతో ఢిల్లీలోని డాక్టర్ ఎపిజె.అబ్దుల్ కలాం టెక్నికల్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ భాగస్వామ్యంతో జనవరి 5న స్థానిక రామచంద్ర నగర్ కాలనీలో సుమేధ ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనుభవం, అర్హత కలిగిన మహిళల ద్వారా ఈ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆయా రంగాలను అనుసరించి రెండు నెలలు, మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరం పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని తెలిపారు. దాని ద్వారా బ్యాంకు రుణాలు పొంది వ్యాపారాలు చేస్తూ ఉపాధి పొందవచ్చునని చెప్పారు. వాటర్ ప్రూఫ్, హెచ్‌డి మేకప్, 3డి మేకప్, బ్రిడాల్ మేకప్, పార్టీ మేకప్, శారీ డ్రాపింగ్, హెయిర్ స్టైల్ లాంటి వాటిలో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ పొంది నైపుణ్యం కలిగిన చందన పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాధన

కెజిబివి సిబ్బందికి సాయం అందజేస్తున్న నారాయణ

మంచి పనులకు సాయం చేస్తాం

- ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

పది మందికి ఉపయోగపడే పనులు చేస్తున్నప్పుడు తన సహాయ, సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. కెజిబివి పాఠశాలలో బాలికల తల్లిదండ్రులు వచ్చినప్పుడు కూర్చోవడానికి, పిల్లలతో మాట్లాడడానికి సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని గుమ్మనూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పాఠశాల ఆవరణలో చెట్ల కింద బండలు ఏర్పాటు చేయించాలని పాఠశాల సిబ్బందికి మంగళవారం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య, సర్పంచి గోవిందరాజులు, ఎంఇఒ బాల నాయుడు, నాయకులు సూర్య, శ్రీధర్, రాజన్న పాల్గొన్నారు.

కరువు పరిహారమందించాలి

- సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - హొళగుంద

కేంద్ర, రాష్ట్ర కరువుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, కరువు పరిహారం వెంటనే అందించాలని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. రైతులు కరువుతో అల్లాడుతుంటే 'ఆడదాం ఆంధ్ర' అంటూ క్రీడలు నిర్వహిస్తున్నారని, ఆటలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 9 ఏళ్లలో ప్రజల కోసం ఒక్క మంచి పని కూడా చేయలేదని విమర్శించారు. అంబానీ, అదానిలాంటి కార్పొరేటర్లకు ఉన్నదంతా దోచు పెడుతూ ప్రజలను కష్టాల్లోకి నెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించకుండా సంక్షేమ పథకాలు అంటూ ప్రజలపై లేనిపోని భారాలు వేస్తోందని విమర్శించారు. హమాలీ యూనియన్ నాయకులు వెంకటేష్, రాముడు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకును వినియోగంలోకి తేవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆదోని

ప్రజల సొమ్ముతో నిర్మించి రెండేళ్ల నుంచి అలంకార ప్రాయంగా ఉన్న ఉప్పు నీటి ట్యాంకును వినియోగంలోకి తేవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని జ్యోతిర్మయి డిగ్రీ కళాశాల వెనుక ఉన్న ఉప్పు నీటి ట్యాంకును మంగళవారం సిపిఎం బృందం పరిశీలించింది. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన మాట్లాడారు. ఎంఐజి కాలనీ, జ్యోతిర్మయి డిగ్రీ కళాశాల వెనుక ఉప్పు నీటి ట్యాంకు కోసం గత నాలుగేళ్ల క్రితం బోరు వేసినట్లు తెలిపారు. అలాగే ఉప్పు నీటి ట్యాంకు నిర్మించి రెండేళ్లు కావస్తున్నా మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది కనీసం విద్యుత్ కనెక్షన్ ఇచ్చి వినియోగంలోకి తీసుకురాకపోవడం విచారకరమని చెప్పారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన వాటర్ ట్యాంక్, బోరు నిరుపయోగంగా ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకుకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరారు. వెంకటేష్, వీరారెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాసులు, రామానాయుడు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో

బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

- బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

రాబోయే 2024 ఎన్నికల్లో కర్నూలు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలూ ఒక ఎంపీ, మూడు ఎమ్మెల్యే స్థానాలను బీసీలకు కేటాయించి ప్రాధాన్యత కల్పించాలని వక్తలు డిమాండ్ చేశారు. మంగళవారం ఆదోనిలోని పార్టీ కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల పరిధిలోని బీసీ కులాల్లో ప్రతి కులానికీ చట్ట సభలతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి, రంగాల్లో అభివృద్ధి కోసం 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఆదోని డివిజన్ గౌరవ సలహాదారులు ఢణాపురం శేషన్న, తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్షావలీ, ఆదరణ ఆదోని పట్టణ అధ్యక్షులు డాక్టర్ వీరేష్, ఆలూరు తాలూకా అధ్యక్షులు బి.తిక్కయ్య, ఆదోని గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, పట్టణ సలహాదారుల వీరభద్ర, బి.రాముడు పాల్గొన్నారు.

ఘనంగా శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో పారిశ్రామిక వేత్త బత్తిని కుబేర్‌నాథ్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి కెఇ.కృష్ణమూర్తి తనయుడు, టిడిపి పత్తికొండ ఇన్‌ఛార్జీ కెఇ.శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి సీనియర్ నాయకులు బత్తిని లక్ష్మీనారాయణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 2024లో పత్తికొండ ఎమ్మెల్యేగా గెలిచి బీసీల కోసం పోరాటం చేయాలని ఆయన ఆకాంక్షించారు. కెఇ కుటుంబం నిరంతరం ప్రజల కోసం పాటుపడుతూ బీసీల అభ్యున్నతికి శ్రమిస్తోందని తెలిపారు. డాక్టర్ బత్తిని సురేంద్రబాబు, బత్తిని లోకనాథ్, నలకదొడ్డి మాజీ సర్పంచి, తెలుగు యువత నాయకులు బత్తిని రాజశేఖర్, బత్తిని నాగేంద్ర, నల్లగొండ మధు, కైరుప్పల సుధాకర్, మద్దిలేటి, శేఖర్, వాజా, నాయకులు కుబేర్‌నాథ్ యువ సైన్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 27 డిసెంబర్ 2023
5
నంద్యాల

నంద్యాలలో ప్లేట్లను గరిటెలతో మోగిస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

రెగ్యులర్ చేయాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి
- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు డిమాండ్
- సమ్మెలోకి మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు

నంద్యాల మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్‌కు వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, రెగ్యులర్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కె.మహమ్మద్ గౌస్, అధ్యక్ష కార్యదర్శులు ఎం.కృష్ణయ్య, బి.భాస్కరాచార్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం సమ్మెలోకి వెళ్లారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన ధర్నా చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలో అనేక ఏళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీనిచ్చి అధికారం చేపట్టాక విస్మరించారన్నారు. తక్షణమే రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. మునిసిపాలిటిలోని పర్మినెంట్, ఇంజనీరింగ్, పారిశుధ్య, క్లాప్ డ్రైవర్స్ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరి సమస్యలు పరిష్కరించా లన్నారు. మున్సిపల్ కార్మికులందరికి ఏపిసిఒఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. జిఒ 7 ప్రకారం కనీస విద్యా అర్హత, సీనియారిటి ప్రాతిపదికన అర్హత కలిగిన ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. రూ.6 వేలు హెల్త్, రిస్క్ అలవెన్సులు చెల్లించాలన్నారు. కార్మికులందరికీ పనిముట్లు, రక్షణ పరికరాలు ఇప్పించాలన్నారు. ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు కట్టించి ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విరమణ వయసు 62 ఏళ్లకు జిఒ అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, ఆదామ్, పవన్ కుమార్, **మిగతా 6వ పేజీలో...**

మోత మోగించారు..

- కంచాలను గరిటెలతో మోగిస్తూ నిరసన
- 15వ రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు ఖాళీ ప్లేట్లను గరిటెలతో మోత మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమ్మె 15వ రోజు మంగళవారం కొనసాగింది. నందికొట్కూరు పట్టణంలో ఐసిడిఎస్ కార్యాలయం నుండి ప్లేట్లతో గరిటెలో మోగిసూ కొత్తబస్టాండ్ వరకూ ర్యాలీ చేపట్టారు. కొలిమిగుండ్లలో అంగన్‌వాడీలో వరి గడ్డి తింటూ నిరసన చేపట్టారు.

నంద్యాల రూరల్ : నంద్యాల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా 15వ రోజు ఖాళీ కంచాలను గరిటెతో మోగిస్తూ మా ఘోష వినపడుతుందా జగనన్న అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి యం.నిర్మల మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పెరిగిన ధరలతో సరైన తిండి లేక ఒక పూట తిని మరొక పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఖాళీ కంచాలు పట్టుకొని మా ఆకలి కేకల ఘోష జగన్‌కు వినబడేలా మోగించామన్నారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి టి.సునీత, నాయకురాళ్లు నాగరాణి, ప్రసన్న, నీలిమ, లలితమ్మ, సరస్వతి, రాజేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పాణ్యం : పాణ్యంలో అంగన్‌వాడీలు సమ్మె శిబిరంలో ఖాళీ కంచాలను గరిటెలతో శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసురత్నం, గ్రామ సేవకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వలు మద్దతు తెలియజేసి మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి కె భాస్కర్, విద్యార్థి సంఘం నాయకుడు ప్రతాప్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు వెంకటమ్మ, శ్యామల, మరియమ్మ, హైమావతి, సూర్య ప్రభావతి, అనసూయ, లక్ష్మీదేవి. ప్రభావతి, శివమ్మ, వెంకటమ్మ, భారతి, ఆయాలు పాల్గొన్నారు.

బేతంచెర్ల : అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేభారాణి, సిఐటియు జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న జగనన్న అంగన్వాడీలు కంచాలను గరిటెలతో **మిగతా 6వ పేజీలో...**

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రైతు జగన్ శ్రీనివాసులు (ఫైల్)

ప్రజాశక్తి - మహానంది.

మహానంది మండలం సీతారామపురం గ్రామానికి చెందిన రైతు తాళ్లూరి జగన్ శ్రీనివాసులు (55) అప్పుల బాధ తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. మహానంది ఎస్సై జి.నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. రైతు జగన్ శ్రీనివాసులు సొంతం పొలం రెండున్నర ఎకరాలు, కౌలుకు మరో రెండున్నర ఎకరాలు తీసుకుని వరి పంట సాగు చేశాడు. బ్యాంకులో రూ. 5 లక్షలు, ప్రైవేట్‌గా రూ. 4 లక్షలకు పైగా అప్పులు చేశాడు. గత మూడేళ్లుగా వరి పంటలో నష్టాలు రావడంతో అప్పులు ఇచ్చిన వారు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో దిక్కుతోచక తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ నెల 24న ఆదివారం వరి పొలానికి మందు కొట్టి ఇంటికి వచ్చిన తర్వాత ఇంట్లో ఎవరూ లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న జగన్ శ్రీనివాసులును కుటుంబ సభ్యులు గమనించి వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందాడు. రైతుకు భార్య సావిత్రి, కుమార్తె సాయి చందు, కుమారుడు జితేంద్ర ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

అట్టహాసంగా 'ఆడుదాం-ఆంధ్ర' ప్రారంభం

- ఫిబ్రవరి 10 వరకు క్రీడా పోటీల నిర్వహణ
- జిల్లా వ్యాప్తంగా 1.25 లక్షల మంది క్రీడాకారులు నమోదు
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్



ఆడుదాం-ఆంధ్ర క్రీడలను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌పిజి కళాశాల మైదానంలో 'ఆడుదాం-ఆంధ్ర' క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజు తదితరులు పాల్గొని జ్యోతి వెలిగించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా నల్లపాడు వద్ద ఉన్న లయోలా పబ్లిక్ స్కూల్‌లో ఆడుదాం-ఆంధ్రా పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలన్నారు. ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర క్రీడా పోటీలను గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1.25 లక్షల మంది క్రీడాకారులు ఆడుదాం-ఆంధ్రలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. క్రీడలలో ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ యువతలో క్రీడోత్సాహాన్ని నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నారు. నంద్యాల జిల్లాలో క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, డిఎస్‌డిఒ రాజు, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, జడ్పిటిసి గోకుల్ కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, ఇంచార్జ్‌లు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** క్రీడలలో గెలుపోటములు సహజమని సర్పంచి తులసమ్మ, ఉప సర్పంచి సోహెల్‌లు తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర **మిగతా 6వ పేజీలో...**

కెసి, తెలుగు గంగ కాల్వల కింద
రబీ పంటలు సాగు చేయవద్దు

- ఎడిఎ టి.మోహన్ రావు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలంలోని రైతు సోదరులు కెసి కెనాల్, తెలుగు గంగ కాలువల కింద రబీ పంటలు సాగు చేయవద్దని నంద్యాల ఏడిఏ టి.మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. మంగళవారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో కేసీ కెనాల్ కింద సాగు చేసిన వరి పంటలను వారు పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించి ఎడిఎ మాట్లాడారు. రబీకి సాగునీరు అందించే ప్రసక్తి లేదని, రైతు సోదరులు అధికారులకు సహకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న నీటి నిలువల ప్రకారం సాగు, తాగు నీరు అందించనున్నట్లు చెప్పారు. తెలుగు గంగ ప్రధాన కాలువ, కెసి కెనాల్ కింద ఎట్టి పరిస్థితుల్లో సాగునీరు ఇవ్వలేమని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఏడిఏ మోహన్ రావు

భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

వంద రోజుల్లో వైసిపి రాక్షస పాలన అంతం

- మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె : మరో 100 రోజుల్లో వైసిపి రాక్షస పాలన అంతమవుతుందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వందేళ్లలో ఎన్నడూ లేనంతగా బనగానపల్లె నియోజకవర్గాన్ని కరువు రక్కసి కబళిస్తుంటే రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదని విమర్శించారు. అక్రమ కేసులు, కక్షసాధింపులు తప్పా రైతులు, ప్రజల గురించి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, బెదిరింపులతో ప్రజలు విసిగిపోయారని, ఖచ్చితంగా జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి టిడిపిని అధికారంలోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి రామి రెడ్డి, టిడిపి నాయకులు పేట్ల శేఖర్, వెంకట సుబ్బా రెడ్డి, ఇల్లూరి శేఖర్ రెడ్డి , రాజా, సుదర్శన్ రెడ్డి, రామ మద్దిలేటి రెడ్డి, కిట్టు, జనసేన నాయకులు సురేష్, భాస్కర్, గుర్రప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశైలంలో గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి - శ్రీశైలం : పౌర్ణమి పురస్కరించుకొని మంగళవారం శ్రీశైలంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం స్వామి అమ్మ వార్లకు మహా మంగళ హారతులు, అనంతరం గిరి ప్రదక్షిణ ఆలయ మహాద్వారం నుండి మొదలై గంగాధర మండపం, అంకాలమ్మ ఆలయం, నంది మండపం, గంగాసదన్, బయలు వీరభద్ర స్వామి ఆలయం మీదుగా అలంకారీశ్వర ఆలయం, వలయ రహదారి మీదుగా సారంగధర మఠం, హేమారెడ్డి మల్లమ్మ మందిరం, అక్కడి నుండి మహిషాసుర మర్దిని, రుద్రాక్ష మఠం, విభూది మఠంల మీదుగా రుద్రవనం నుండి నంది మండపం చేరుకుంది. సుమారు 6 కిలోమీటర్ల గిరిప్రదక్షిణలో పాల్గొన్న వారికి స్వామివారి దర్శనం కలిగింది. గిరి ప్రదక్షిణ కంటే ముందుగా లోక కళ్యాణం కోసం స్వామి అమ్మ వార్లకు ఊయల సేవ అమ్మవారి ఆలయ ప్రాంగణం లో నిర్వహించారు. అలాగే నందీశ్వర స్వామికి అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. కార్యక్రమం లో ఇఒ అధికారి పెద్దిరాజు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదు : సిఐటియు

- కొనసాగిన ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యాశాఖ పరిధిలో పని చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్, ఎస్ఎస్‌సి జెఎసి ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎం.శ్రీనివాసులు విమర్శించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందు ఎస్ఎస్ఎ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి అమలు చేయకుండా, నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటన చేసిన మినిమం ఆఫ్ టైమ్ స్కిల్‌పై జీఓలు మీద జీవోలు ఇచ్చి, అమలు చేయడం లేదని తెలిపారు. త్వరలో ఎంటిఎస్ అమలు చేస్తున్నామని శాసన మండలిలో వైసిపి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి లిఖితపూర్వంగా సమాధానం ఇచ్చి మూడేళ్ళు గడిచినా అమలు శూన్యమన్నారు. కొన్ని విభాగాలకు, కెజిబివి టీచర్స్‌లకు అరకొర జీతాలు పెంచి చేతులు దులుపుకున్నారని అన్నారు. కొన్ని విభాగాలకు పిఆర్సి అమలు లేదని, పెంపు అమలు లేదని, ఉద్యోగుల మధ్య విభేదాలు, విభజన సృష్టించే విధానాలను అమలు చేస్తూ, ఉద్యోగ సంఘాలతో మాట్లాడి సంప్రదాయాన్ని గాలికి వదిలేశారన్నారు. సమగ్ర శిక్షలో ఒకే క్యాడర్ ఉద్యోగులకు రకరకాల వేతనాలు చెల్లిస్తూ, కొత్త విధానాలకు తెరలేపారని చెప్పారు. పాత వారికి జీతం పెంచకుండా, కొత్తగా నియమితమైన వారికి జీతం పెంచే సాంప్రదాయాన్ని ప్రారంభించారని అన్నారు. పార్ట్ టైం పేరుతో తక్కువ జీతాలు ఇచ్చే విధానాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల కంటే ముందు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని, అన్ని విధాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి ఒక్క సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. కార్యక్రమంలో పద్మావతి, సురేఖ, సుమలత, రామకృష్ణ, గోపాల్, వినోద్, రఫీతో పాటు జిల్లాలోని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న శ్రీనివాస్

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు మున్సిపాలిటీలోని 21వ వార్డులో తెలుగు యువత నాయకులు మద్దిలేటి ఆధ్వరంలో నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జ్ మాండ్ర శివానంద రెడ్డి సమక్షంలో కబడ్డీ క్రీడాకారులకు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ గల క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, వారిని వెలికి తీయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రీడాకారులు శివకుమార్, శివ, రాము, మహేష్, శ్రీకాంత్, సిసింద్రీ నాయుడు, వెంకటేష్, సురేష్, టిడిపి నాయకులు ముర్తుజావలి, జాకీర్ హుస్సేన్, ఎస్ఎండి జమీల్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న మాండ్ర శివానందరెడ్డి

ప్రజాశక్తి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పాములపాడు

ప్రజాశక్తి 2024 పాములపాడు క్యాలెండర్‌ను మంగళవారం పాములపాడు మండల కేంద్రంలో ఎంపిడిఒ డి.గోపీకృష్ణ ఎస్ఐ జి.అశోక్, వైసిపి మండల అధ్యక్షులు జి.రామలింగేశ్వర రెడ్డి, చెలిమిల్ల సర్పంచి కోట్ల చంద్రారెడ్డి, టిడిపి మండల నాయకులు రాయపాటి గోవిందు, ఐ.మధు కృష్ణ, వైసిపి నాయకులు నాయిని మధుసూదన్ రావు, బిసి ఐక్య సంఘం అధ్యక్షులు గట్టు శంకర్ గౌడ్, రైతు సంఘం మండల కార్యదర్శి టి.వెంకటేశ్వర రావు, ప్రజాశక్తి ఆత్మకూరు డివిజన్ ఇంచార్జి శివప్పలు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాశక్తి నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి, అధికారులకు వారధిగా పని చేస్తూ, ప్రజా సమస్యలకు పరిష్కార దిశగా వార్తలను ప్రచురిస్తూ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

ప్రజాశక్తి 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ, ఎస్ఐ, వైసిపి నాయకులు తదితరులు

పేదల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె : పేద ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో నాయి బ్రాహ్మణ కాలనీ, ఖాజీవాడలలో ఎమ్మెల్యే గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మతాలకు పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, ఆర్డబ్ల్యూఎస్ సాయి కృష్ణ, ఎంఈఓ స్వరూప, పంచాయతీ రాజ్ ఏఈ మహేష్, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, వైసిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, సైకిల్ షాప్ మహబూబ్ వలి, వార్డు మెంబరు కుమ్మరి సురేష్ బాబు, వార్డు నాయకులు ఇనూస్, గోరేషా, మహబూబ్ బాషా, అమీర్ ,హమ్మద్ హుస్సేన్, ఆలీ అబ్బాస్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి లక్ష కుంకుమార్చన

ప్రజాశక్తి - శ్రీశైలం : పౌర్ణమి పురస్కరించుకొని శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ దేవికి పరోక్ష సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో లక్ష కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనలేని భక్తులకు పరోక్ష సేవలు నిర్వహించే కార్యక్రమాన్ని దేవస్థానం నిర్వహించారు. 29 మంది భక్తులు పరోక్ష సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొన్నారని దేవస్థానం అధికారులు తెలిపారు. శ్రీశైలం దేవస్థానం వెబ్సైట్ ద్వారా పరోక్ష సేవ నిర్వహించుకునేందుకు రూ.1116 చెల్లించి గోత్రనామాలతో పేర్లు నమోదు చేసుకుంటే ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నేడు బెలుం బైపాస్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన : అంబటి గురివి రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని బెలుం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నేడు జరిగే శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు బెలుం గ్రామంలో బైపాస్ రోడ్డుకు శంకుస్థాపన అనంతరం నందిపాడు గ్రామంలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ కేంద్రంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. ఎంపిపి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్, వార్డ్ మెంబెర్స్, ప్రజాప్రతినిధులు, వైసిపి అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు ఆశాలు వినతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు ఆళ్లగడ్డ తహశీల్దార్ హరినాథరావుకు మంగళవారం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిఐటియు ఆళ్లగడ్డ కార్యదర్శి రమేష్ బాబుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పని భారాన్ని తగ్గించాలని, మెటర్నరీ లీవ్స్ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంపుదల చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐదు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రభుత్వ సెలవులు మరియు మెడికల్ లీవ్ అమలు చేయాలన్నారు. ఏఎన్ఎం, హెల్త్ సెక్రటరీల నియామకాల్లో ఆశా వర్కర్లకు వెయిటేజ్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పిహెచ్సి సచివాలయ ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **వెలుగోడు :** సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపి జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామదాసు, సిఐటియు మండల అధ్యక్షులు వి నాగ మోహన్, ఆశ వర్కర్ నాయకురాలు వరలక్ష్మమ్మ, సుజాత, కే భాగ్యలక్ష్మి, షహీదా, బి జయమ్మ, చంద్రకళ మాట్లాడారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని మౌలాలి స్వామి కొండ కాలనీకి చెందిన వైసిపి నాయకులు ఔలాద్ హుస్సేన్ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు ఆయన నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మతి - ఎమ్మెల్యే నివాళి

మండలంలోని రాళ్ల కొత్తూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన కంబయ్య మృతి చెందాడు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి నివాళులర్పించారు. ఎస్ఐ రామిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

రెగ్యులర్ చేయాలి

5వ పేజీ తరువాయి.. రామాంజనేయులు, కరిముల్లా, రాజు, కర్ణ, కుమార్, ఈశ్వరయ్య, మురళి, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు గొడుగు రాజు, పెద్ద నాగరాజు, జోసెఫ్‌లు అన్నారు. పట్టణంలోని మహాత్మా గాంధీజీ విగ్రహం దగ్గర నిరసన తెలియజేశారు. సిఐటియు నాయకులు సురేంద్ర, మహమ్మద్, వీరన్న, మున్సిపల్ కార్మికులు నాగన్న, మోహన్, సురేష్, దానమయ్య, రవి, రూతమ్మ, జీవరత్నమ్మ, మణెమ్మ, సుగుణమ్మ, కుమారి, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేపట్టారు. మున్సిపల్ కార్మికులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మరిచిపోయారని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి పి.పకీరు సాహెబ్ మాట్లాడారు. సిఐటియు రూరల్ కార్యదర్శి సి.నాగన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరమేష్, నాగేశ్వరరావు, చాంద్ బాషా, రాము, నాగన్న, అబ్రహం, ప్రతాప్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపడుతున్న మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు

నందికొట్కూరు : మాట్లాడుతున్న నాయకులు

అపరాధ రుసుముతో 2వరకు పరీక్ష ఫీజు చెల్లింపు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : మార్చి 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలకు ఫీజు చెల్లించని అభ్యర్థులు రూ.500 అపరాధ రుసుముతో ఈ నెల 28 నుండి జనవరి 2లోపు చెల్లించుటకు రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ అవకాశం కల్పించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె.సుధాకర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అహోబిలంలో వైభవంగా అధ్యయనోత్సవాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : అహోబిలంలో అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం పగల్పత్తు శాత్తుమొర్రై కార్యక్రమం నిర్వహించారు. ప్రహ్లాదవరద స్వామివారిని నాచ్చియార్ తిరుక్కోలంలో అలంకరించి, రంగ మంటపంలో ఆళ్వార్ల మధ్య కొలువుదీర్చారు. అనంతరం అహోబిల మఠం 46వ పీఠాధిపతి సంప్రదాయం ప్రకారం పల్లకిలో ఆలయానికి వేంచేసి సేవాకాలం నిర్వహించారు. స్వామివారిని ఆలయ మాల వీధుల గుండా ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల చార్యులు, మఠం ప్రతినిధి సంపత్, ఓఎస్డి శివప్రసాద్ పాల్గొన్నారు.

మోత మోగించారు..

5వ పేజీ తరువాయి.. కొడుతూ మోగించారు. ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో దీక్షా శిబిరంలో కూర్చున్న అంగన్వాడీలకు పూలదండలు వేసి సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర నాయకురాలు త్రివేణి, సిఐటియు పట్టణ కార్యదర్శి సంజీవ నాయుడు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్, రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీలు ఎన్‌కె.నాగలక్ష్మి, ఎస్.గుల్జార్‌బీ, రాధాదేవి, లక్ష్మీదేవి మహాలక్ష్మి, రాజేశ్వరి, వెంకటలక్ష్మి, సరోజ, ఎల్లమ్మ, రమణమ్మ, అనూష, సంతోష, కళావతి, ఆదిలక్ష్మి, నారాయణమ్మ, అంజలీదేవి, విజయవాణి, శివలక్ష్మి, లక్ష్మీపార్వతి, మధురవాణి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **చాగలమర్రి :** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు పల్లాలు మోగిస్తూ నిరసన తెలిపారు. అనంతరం అంగన్వాడి యూనియన్ నాయకులు పద్మావతి, నాగమణి, సంజమ్మ, వై.పద్మావతి, వసంత, ఎఐటియుసి, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు, సిఐటియు జిల్లా నాయకులు బాల వెంకట్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. **ఆత్మకూర్ :** అంగనవాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, ప్రమీలమ్మ, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యాక్షులు రణధీర్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు కుటుంబ సభ్యులతో కలిసి ఖాళీ కంచాలను గరిటెలతో మోగిస్తూ నిరసన తెలియజేశారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు కవిత, వాణి, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత, సుధారాణి, వెంకటలక్ష్మి, లక్ష్మి, ప్రియాంక, ప్రమీల, రవణమ్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు. **అంగన్వాడీల సమ్మెకు ఆశాల మద్దతు :** తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నాకు ఆశా కార్యకర్తలు మద్దతుగా పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, వరలక్ష్మి, అపర్ణ, జ్యోతి, లక్ష్మీ బాయి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **పగిడ్యాల :** అంగన్వాడీలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు ఖుషిద్ బి ఆధ్వర్యంలో ప్లేట్లతో శబ్దం చేస్తూ నిరసన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా సుగుణమ్మ నిరసన దీక్ష శిబిరంలో మృతి చెందడంతో పగిడ్యాలలోని నిరసన శిబిరంలో అంగన్వాడీలు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సాజిదాబి, వరలక్ష్మీ, నారాయణమ్మ, స్వర్ణలత, నాగమణి, హైమావతి, ప్రభావతి, పద్మావతమ్మ పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు, ఎఐటియుసిల ఆధ్వర్యంలో అంగన్వాడీలు ప్లేట్లు గరిటెలతో మోగిస్తూ నిరసన తెలిపారు. మద్దతుగా అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు మనోజ, బీబీ, రాజ్యలక్ష్మి, రాఘవేంద్రమ్మ, టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లులు, లబ్ధిదారులు హుస్సేన్ బి, సునీత, మల్లేశ్వరి, అనూష, సుధారాణి, శైలజ తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు పల్లాలు మోగిస్తూ, వరిగడ్డి తింటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడి నాయకులు పద్మావతి, శ్రీదేవి, లీలావతి, వసుంధర, ప్రభావతి, వరలక్ష్మి, లక్ష్మి భాగ్యమ్మ, దేవి, సువర్ణ, సుజాత, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, త్రివేణి, మహాలక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం నుండి అంగన్‌వాడీలు, నాయకులు ప్లేట్లను గరిటెతో మోగిస్తూ కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి పి.మదార్ బి అధ్యక్షత వహించారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు, సిఐటియు కార్యదర్శి పి.పకీర్ సాబ్, పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, మండల కార్యదర్శి నాగన్న, అంగన్‌వాడీ నాయకులు వెంకటలక్ష్మి, ఉమాదేవి, నారాయణమ్మ, సుబ్బమ్మ, పుష్పలత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల కలెక్టరేట్ :** గోస్పాడు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు మద్దతుగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆశ వర్కర్స్ యూనియన్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు నిర్మలమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమణకుమారి మాట్లాడారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ యూనియన్ కూడా సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆశ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సిఐటియు ఆధ్వర్యంలో ప్లేట్లను గరిటెలతో కొడుతూ నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు రత్నమయ్య, మండల నాయకులు రాజు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటరమణమ్మ, వసంత, శ్యామల, ఆనందమ్మ, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. **పాములపాడు :** అంగన్వాడీల సమ్మెకు సిపిఎం జిల్లా కమిటీగా సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ జిల్లా నాయకులు ఏ. రణధీర్ తెలిపారు. అంగన్వాడీల సమ్మె దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి టి వెంకటేశ్వర్రావు, సిఐటియు నాయకులు మహమ్మద్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శివలక్ష్మి, రవణమ్మ బాయ్, నాగమద్దమ్మ, తో పాటు మండలంలోని అంగన్వాడీలు పాల్గొన్నారు. అలాగే సమ్మెకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దామోదర్ రెడ్డి పూర్తి మద్దతు తెలిపారు. **బనగానపల్లె :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు గరిటెలతో పల్లెలు మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, రమాదేవి, వరలక్ష్మి, మల్లేశ్వరి, శశికళ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. **మహానంది :** మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పల్లెం గరిటలతో మోత మోగించి నిరసన చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, లక్ష్మీనారాయణమ్మ, చండీ దేవి, లక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** గడివేముల తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పళ్ళెం, చెంచాలతో శబ్దం చేస్తూ పాట పాడుతూ నిరసన చేపట్టారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు వసంతమ్మ, రామ చెన్నమ్మ, రాములమ్మ, నాయకురాళ్లు వసంత లక్ష్మి, రాములమ్మ, పుష్ప, లలితమ్మ, లక్ష్మీదేవి, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు సిఐటియు కార్యదర్శి రమేష్ బాబు ఆధ్వర్యంలో గరిటలతో పల్లాలు మోగిస్తూ శబ్దాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి నాయకురాళ్లురాజ్యలక్ష్మి, సుధామణి, పెద్దక్క, నరసమ్మ, మధులత, భారతి, గౌసియా, గాంధీ, హుస్సేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లెలో ప్లేట్లను మోగిస్తున్న అంగన్‌వాడీలు

బేతంచెర్లలో కంచాలను మోగిస్తున్న అంగన్‌వాడీలు

కొలిమిగుండ్లలో వరిగడ్డి తింటూ నిరసన

ఆత్మకూరులో మానవహారంగా ఏర్పడి ఖాళీ ప్లేట్లను గరిటెలతో మోగిస్తున్న అంగన్‌వాడీలు

ఆళ్లగడ్డలో..

మహానందిలో హైకోర్టు జడ్జి పూజలు

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ జడ్జి నరేంద్ర మంగళవారం పూజలు నిర్వహించారు. వీరు స్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్షేత్రానికి చేరుకోగానే ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, వేదపండితులు రవిశంకర అవధాని, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట ప్రిన్సిపల్ జిల్లా జడ్జి శ్రీనివాస్, ఏఈఓ మధు, ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్, ఆలయ అధికారి ఓ.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల అధినేత వెంకటేశ్వరరావు మృతి

- సంతాపం ప్రకటించిన పలువురు నేతలు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో పలు విద్యాసంస్థల అధినేత గోపిశెట్టి వెంకటేశ్వరరావు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయన మతి పట్ల ప్రముఖులు సంతాపాన్ని ప్రకటించారు. ఆత్మకూర్ ప్రాంత పేద విద్యార్థులకు విద్యనందించాలన్న ఆకాంక్షతో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, హైస్కూళ్లను ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులో తీసుకొని రావడంలో ఆయన ఎనలేని సేవలు అందించారు. వెంకటేశ్వరరావు మృతదేహాన్ని మంగళవారం స్థానిక తెరిసా జూనియర్ కళాశాలలో ప్రజల దర్శనార్థం ఉంచారు. శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, శిల్పా కార్తీక్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్, రామ్ నాయక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, సుల్తాన్, మారుబోతుల విజయ్, బిజెపి నాయకురాలు షబానా, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు ఎంవి చలపతి, గోపాల్‌తో పాటు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నాయకులు, పట్టణంలోని పలు విద్యాసంస్థల యజమానులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

అభివృద్ధి, సంక్షేమం వైసిపితోనే సాధ్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : వైసిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం పథకాలు సాధ్యమని శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మిట్టపల్లి, యాదవాడ గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడొద్దనిసూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, యాదవాడ సర్పంచ్ నరసింహారెడ్డి, బాచేపల్లె ఎంపీటీసీ నాగేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీపీ, సర్పంచును గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

ఘనంగా దత్తజయంతి వేడుకలు

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలోని ఏకశిల పదునెట్టాబండి అయ్యప్ప ఆలయ ఆవరణలో వెలసిన సాయి మందిరంలో దత్త జయంతిని ఘనంగా నిర్వహించారు. వేదపండితులు కైపా నరసింహశాస్త్రి ఆధ్వర్యంలో మహిళలు అనఘాదేవి వ్రతం జరిపారు. అనంతరం ఆలయంలో ఉదయం నుంచి కాకడ హారతి, మధ్యాహ్న హారతి, సంధ్యా హారతి, పేజ హారతులు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమాజం, సాయి సేవా సమాజం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అట్టహాసంగా 'ఆడుదాం-ఆంధ్ర' ప్రారంభం

5వ పేజీ తరువాయి.. ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 'ఆడుదాం-ఆంధ్ర'లో భాగంగా క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మహబూబ్‌దౌలా మాట్లాడారు. మండలంలోని 3802 మంది క్రీడాకారులు క్రీడాపోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. తహశీల్దార్ సుభద్రమ్మ, వైస్ ఎంపిపి రఫి, ఇన్‌చార్జి ఇఒ నాగమణి, హెచ్‌ఎంలు కోటయ్య, విజయలక్ష్మి, కస్తూరిబా ప్రిన్సిపల్ సునీత, వార్డు సభ్యులు షేక్షావలి, పిడి దాదాపీర్, పిఇటి భారతి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆడుదాం-ఆంధ్ర లాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా నిర్వహించడం లేదని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రమాదేవి, జడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అన్నారు. మండలంలోని వివిధ సచివాలయాల పరిధిలో నిర్వహించిన ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, ఎంపీడీవో వెంకటరమణ, తహశీల్దార్ భారతి, ఎంఈఓ సుభాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మధుసూదన్ రావు, పిడి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు. **రుద్రవరం :** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకే ఆడుదాం-ఆంధ్ర పోటీలను నిర్వహిస్తున్నట్లు పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగుడి దిన్నె గ్రామంలో ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి, తహశీల్దార్ రవీంద్రప్రసాద్, ఎంఇఒ లక్ష్మి, జడ్పిటిసి మాధవి, వైసిపి మండల కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, పిఆర్ఎఇ వెంకట రాముడు, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ప్రమోద్, ఉపాధి ఎపిఒ ప్రతాప్, ఇసి సుబ్బన్న, గ్రామ ఉపసర్పంచి గంగుల సుదర్శన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పుల్లారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, కార్యదర్శి ఓబులేసు, వీఆర్వో వెంకటనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటలో పట్టణ సచివాలయ స్థాయి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను స్థానిక వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ కిషోర్ కుమార్‌లు ప్రారంభించారు. గ్రౌండ్ ఇంఛార్జి శ్రీనాథ్ పెరుమాళ్ళ, పాఠశాల హెచ్‌ఎం సలీం భాషా, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మద్దిలేటి ఆచారి, 9వ వార్డు అడ్మిన్ ఇంఛార్జి షరీఫ్, 4వ వార్డు అడ్మిన్ రసూల్, 11వ వార్డ్ ఇంఛార్జి అడ్మిన్ హేమంత్, వార్డు స్థానిక నాయకులు బ్రహ్మయ్య ఆచారి, కేశవ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** మండలంలోని వేంపేంట జెడ్పిహెచ్ హైస్కూల్‌లో ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలను నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టోర్నమెంట్లో పాల్గొనే యువత గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఎంపీడీవో గోపికృష్ణ, తహశీల్దార్ రత్న రాధిక, గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, వైసిపి మండల నాయకులు రమణారెడ్డి, డైరెక్టర్ రామసుబ్బయ్య, జూటూరు మధు, భూమా రాములమ్మ, నాయకులు మాలిక్ భాష, రాజన్న, స్వామి దాసు, జనార్ధన్, దానమయ్య, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి తిప్పన్న పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల తజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీలను జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రారంభించారు. ఇన్చార్జి ఎంపిడిఒ జీవి ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ అబ్దుల్ కలాం, హెచ్‌ఎం బాలసుబ్బారెడ్డి, వైసిపి జిల్లాప్రచార వింగ్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ రెడ్డి, నందిపాడు సర్పంచ్ గురివిరెడ్డి, నాగిరెడ్డి, శివరామిరెడ్డి, వైసిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు. **ప్యాపిలి :** స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆడుదాం-ఆంధ్రా పోటీలను జడ్పీటీసీ బోరెడ్డి శ్రీ రామరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ ఫజల్ రహిమాన్‌లు ప్రారంభించారు. నిజాముద్దీన్, సోమశేఖర్, రంగన్న, శ్రీనివాసులు, హెచ్‌ఎం సరళదేవి, పీడీ సునీల్ తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మండలంలోని పసుపల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను ఎంపిపి మానసవీణ, వైసీపీ మండల కన్వీనర్ సన్నాల జనార్ధన్ రెడ్డిలు ప్రారంభించారు. వైసీపీ మండల కన్వీనర్ సన్నాల జనార్ధన్ రెడ్డి క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. పాఠశాల హెచ్‌శ్రీం సర్పంచ్ మూల మోహన్ బాబు, ఎంపీటీసీ మహేశ్వరి, గుండ మల్లికార్జున స్వామి దేవస్థాన ధర్మకర్త టి రాజేశ్వరప్ప, మాజీ ఎంపీటీసీ నాగ శేఖర్, సొసైటీ మెంబర్ ఎం.సోమ్లా నాయక్, వార్డ్ మెంబర్ మెంబర్ రోగన్న, పంచాయతీ సెక్రటరీ సుబ్బమ్మ, వీఆర్వో వంశీ, ఏఎన్ఎం ఉమామహేశ్వరి, సంధ్యారాణి, ఆశ వర్కర్లు , వాలంటీర్లు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల మండలంలోని 17 గ్రామపంచాయతీలలో ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలను ఆయా గ్రామాల సర్పంచుల, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ప్రారంభించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మురళి నాయక్ మాట్లాడారు. చాపిరేవుల సర్పంచ్ బోయరేవులదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. పురుషోత్తం రెడ్డి, బిల్లాలాపురం సర్పంచి, కొత్తపల్లి సర్పంచి నారాయణ, వైసిపి నాయకులు వెంకటసుబ్బయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని ఏ.కోడూరు గ్రామంలో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపిపి దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి ప్రారంభించారు. సర్పంచి మన్నే జ్ఞానాభరణం, మండల విద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **మహానంది :** మహానందిలో ఆడదాం ఆంధ్ర పోటీలను తహశీల్దార్ జనార్ధన్ శెట్టి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, తిమ్మాపురం, బుక్కాపురం, గాజులపల్లె, మిగిలిన గ్రామాల్లో అధికారులు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు ప్రారంభించారు. ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీప్రసన్న, ఎంఈఓలు రామ సుబ్బయ్య, లింగన్న, సర్పంచ్లు చంటి, శిరీష, పంచాయితీ కార్యదర్శి ఇర్ఫాన్, లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు. **అవుకు :** అవుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, అన్నవరం గ్రామ సచివాలయ పరిధిలో ఉమ్మడి జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, అవుకు తాసిల్దార్ ప్రసాద్ బాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు పోటీలను ప్రారంభించారు. **ఆత్మకూర్ :** ఆత్మకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం-ఆంధ్ర పోటీలను మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా, కో ఆప్షన్ సభ్యుడు ఎంఏ రషీద్, వైసిపి నాయకులు శిల్పా కార్తీక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, పలువురు కౌన్సిలర్లు ప్రారంభించారు. మండలంలోని కరివేన గ్రామంలో ఎంపీడీవో మోహన్ కుమార్ ప్రారంభించారు. **ఆళ్లగడ్డ :** క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. స్థానిక వైపిపియం ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తహసిల్దార్ హరినాధరావు, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్లు గొట్లూరు సుధాకర్ రెడ్డి,బాలబ్బి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, వైసిపి నాయకులు కూలూరు నరసింహారెడ్డి, ఆజాద్ తదితరులు ఉన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమం పర్యవేక్షణ అధికారి ఎంఈఓ స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే బ్యాటింగ్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఎంపీడీవో శివరామయ్య, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, గ్రామపంచాయతీ ఈవో ఖలీల్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రుద్రవరం : ఆడుదాం-ఆంధ్ర పోటీలను ప్రారంభిస్తున్న పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి

బనగానపల్లె : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైసిపి మండల కన్వీనర్ సన్నాల జనార్దన్ రెడ్డి

బండి ఆత్మకూర్: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపిపి

ఆత్మకూర్ : ప్రారంభిస్తున్న చైర్మన్ డాక్టర్ ఆసియా తదితరులు

బనగానపల్లె : క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పగిడ్యాల: క్రీడాకారులకు క్రీడ వస్తువులు అందజేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి

నంద్యాల రూరల్ : ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభిస్తున్న సర్పంచి బోయరేవుల దేవి